ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 212 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 9 నవంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్



### బీజేపీ తీరుతో దేశం
# సర్వ నాశనం
### రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు

న్యూఢిల్లీ, నవంబర్ 8 (ప్రభాత ఉదయం): కేంద్రంలోని బీజేపీ సర్కారు తీరుపై లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ తీరువల్ల దేశం సర్వనాశనం అయ్యిందన్నారు. మణిపూర్ గురించి చెప్పాలంటే మణిపూర్‌ను వాళ్లు (బీజేపీ) పూర్తిగా తగులబెట్టారని విమర్శించారు. ఇప్పటికీ మణిపూర్ పాలకులు బీజేపీని తగులబెడుతూనే ..మిగతా 2లో

### ఇక యాదాద్రి కాదు..
# యాదగిరి గుట్టనే
## టిటిడి తరహాలో యాదగిరిగుట్ట బోర్డు
### అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ.. స్వామిని దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి

యాదగిరిగుట్ట, నవంబర్ 8 (ప్రభాత ఉదయం): ఇకపై అన్ని రికార్డుల్లో యాదాద్రి బదులు యాదగిరిగుట్టగా వ్యవహారం లోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలోనే యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. తన పుట్టిన రోజును పురస్కరించుకుని యాదాద్రి జిల్లా పర్యటనలో భాగంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు మర్యాదలతో స్వాగతించారు. పూర్ణకుంభ స్వాగతంతో అర్చకులు స్వాగతించారు. అనంతరం స్వామి పూజలో పాల్గొన్నారు. అనంతరం స్వామి తీర్థప్రసాదాలు అందించి, వేదాశీర్వచనం చేశారు. తరవాత ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షలో సీఎం పలు అంశాలపై నిర్ణయం తీసుకున్నారు. టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, విధివిధానాలు రూపొందించాలని ఆదేశించారు. యాదగిరిగుట్ట బోర్డుకు తితిదే స్థాయిలో ప్రాధాన్యత ఉండేలా అధ్యయనం చేసి టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాల న్నారు. గోశాలలో గోసంరక్షణకు ప్రత్యేక పాలసీ ..మిగతా 2లో





### కేటీఆర్‌కు
# మతి భ్రమించింది
### అందుకే ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నాడు..
### మరోమారు మండిపడ్డ మంత్రి పొంగులేటి

ఖమ్మం, నవంబర్ 8 (ప్రభాత ఉదయం): పచ్చకామెర్లు వచ్చినోడికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు.. కేటీఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడని.. బాధ్యతాయుతమైన హోదాలో ఉన్న తమకు అతడి ప్రతి మాటకు స్పందిచాల్సిన అవసరం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి పొంగులేటి మరోసారి ఫైర్ అయ్యారు. శుక్రవారం ఆయన ఖమ్మం జిల్లాలో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ లాగా తొండాట ఆడాలనే ఉద్దేశ్యం ఇందిరమ్మ ప్రభుత్వానికి లేదని అన్నారు. అమృత్ టెండర్లలో ఒక్క రూపా యి వర్క్ రాఘవ కన్స్ట్రక్షన్స్‌కు లేవని.. ఉంటే నిరూపించాలని కేటీఆర్‌కు ఛాలెంజ్ చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తోన్న కేటీ ఆర్‌కి సిగ్గుండాలని ఘాటు విమర్శలు చేశారు. కేబినెట్ మంత్రికి ఎలాంటి పవర్స్ ఉంటాయో తెలియని కేటీఆర్ పదేళ్లు ఎలా పని చేసాడో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో తప్పు చేసిన ఎవరినైనా వదిలిపెట్టమని.. చిన్న దొరనైనా, పెద్దదొరనైనా వదిలిపెట్టమని హెచ్చరించారు. మేఘా కృష్ణా రెడ్డి కంపెనీ లేదా ఇంకొక కంపెనీకి బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఏ విధంగా రెడ్ కార్పెట్ వేశారో.. తెలంగాణ, దేశ వ్యాప్తంగా ప్రజలంతా గమనించారని.. ఆ వ్యాపారాలు చేసే సంస్థలు గమనించాయన్నారు. ఏ కంపెనీనైనా బ్లాక్ లిస్టులో పెట్టేందుకు అర్హులైతే ప్రభుత్వం తప్పకుండా బ్లాక్ లిస్టులో పెడుతుందని స్పష్టం చేశారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అనే క్లాజ్ తెలుసు, చట్టం ఏంటో తెలుసు.. అంత అమాయకంగా ఇక్కడ ఎవ్వరు లేరని.. తనతో సహా చట్టం విషయంలో ఎవరికి చుట్టాలు ఉండరని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎప్పు డు పెట్టని విధంగా.. ..మిగతా 2లో

## మూసీ పునరుజ్జీవన పాదయాత్రకు రేవంత్‌రెడ్డి శ్రీకారం
### సంగెం మూసీనది ఒడ్డున శివలింగానికి ప్రత్యేక పూజలు.. సీఎం వెంట నడిచిన పలువురు మంత్రులు



యాదాద్రి భువనగిరి, నవంబర్ 8 (ప్రభాత ఉదయం): మూసీ పునరు జ్జీవన పాదయాత్రను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. సంగెంలోని మూసీనది ఒడ్డున ఉన్న శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్రను మొదలుపెట్టారు. యాదాద్రి జిల్లా వలిగొండ మండలం సంగెం నుంచి భీమలింగం వరకు సుమారు 2.5 కి.మీ మేర పాదయాత్ర కొనసాగనుంది. మూసీ పునరుజ్జీవ యాత్రలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా పాల్గొన్నారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ , కొండా సురేఖ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తదితరులు సీఎం వెంట ఉన్నారు. వలిగొండ మండలం సంగెం నుంచి సీఎం రేవంత్ పాదయాత్ర చేపట్టారు. సంగెం నుంచి భీమలింగం ..మిగతా 2లో



### ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టులో
# విచారణ
### విచారణ 11కు వాయిదా వేసిన కోర్టు

హైదరాబాద్, నవంబర్ 8 (ప్రభాత ఉదయం): తెలంగాణలో పార్టీ ఫిరా యించిన ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించిన కేసులో హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. అనంతరం కేసు విచారణను 11వ తేదీకి వాయిదా వేవారు. అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్‌పై సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. భారాస తరఫున సీనియర్ న్యాయవాది మోహన్‌రావు వాదనలు వినిపించారు. సింగిల్ జడ్జి తీర్పుపై అప్పీల్ చేసే అర్హత అసెంబ్లీ కార్యదర్శికి లేదన్నారు. అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్‌కు విచారణ అర్హత లేదన్నారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ సకాలంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉ ందన్నారు. ఈ మేరకు పలు కోర్టుల తీర్పులను మోహన్‌రావు చదివి వినిపించారు. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను 11వ తేదీకి వాయిదా వేసింది.

### యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ
# నిర్మాణ పనులు ప్రారంభం

స్కిల్ వర్సిటీ నిర్మాణంలో ముందడుగు
భవన నిర్మాణ పనులు మొదలు
భూమిపూజ చేసిన నిర్మాణ సంస్థ మేఘా
రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి తొలిదశ భవనాల పూర్తి
చక్కటి వెంటిలేషన్ ఉండేలా నిర్మాణాలు




హైదరాబాద్, నవంబర్ 8 (ప్రభాత ఉదయం): యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటులో కీలక అడుగు పడింది. భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టింది మేఘా సంస్థ. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీరాన్ పేట నెట్ జీరో వ్యాలీలో శుక్రవారం భూమిపూజ చేశారు ఆ సంస్థ ప్రతినిధులు. ఈ పూజా కార్యక్రమంలో ఎంఈఐఎల్ డైరెక్టర్ రవి పీ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శివకుమార్ పాల్గొన్నారు. తెలంగాణ అవతరణ దినోత్సవం నాటికి తొలిదశ భవనాల నిర్మాణం పూర్తి చేస్తామని రవి పీ రెడ్డి తెలిపారు. ఎయిర్ కండీషనర్లు లేకుండా ఓపెన్ ఎయిర్ వ్యవస్థ, చక్కటి వెంటిలేషన్‌తో కూడిన భవనాల నిర్మాణం ఉంటుందని శివకుమార్ వెల్లడించారు.

#### స్కిల్ వర్సిటీకి మేఘా విరాళం

స్కిల్ యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి ఇటీవలే రూ.200 కోట్ల విరాళం ప్రకటించింది మేఘా సంస్థ. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం, ఎంఈఐఎల్ మధ్య భవనాల నిర్మాణానికి సంబంధించి, సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఒప్పందం జరిగింది. మేఘా ఎండీ కృష్ణారెడ్డి, స్కిల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సుబ్బారావు దీనిపై సంతకాలు చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పర్యావరణహితంగా భవనాల నిర్మాణం జరగబోతోంది. అకడమిక్, అడ్మిన్ బ్లాక్స్, లైబ్రరీ, ఆడిటోరియం, అత్యాధునిక క్లాస్ రూములు, ప్రయోగ శాలలు, ఇంకా ఇతర మౌళిక సదుపాయాలను కల్పించనున్నారు.

హైదరాబాద్ శివార్లలోని కందుకూరు మండలంలో మీరాన్ పేట సమీపంలో 57 ఎకరాల విస్తీర్ణంలో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణానికి భూమి పూజ చేశారు సీఎం రేవంత్ రెడ్డి. అధునాతన బోధనా సదుపాయాలతో పాటు విద్యార్థులకు అన్ని వసతులుండేలా క్యాంపస్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. సీఎస్ఆర్ నిధులతో ఈ క్యాంపస్ నిర్మాణానికి మేఘా కంపెనీ ముందుకు వచ్చింది. ఇప్పటికే ఆర్కిటెక్ట్ నిపుణులతో తయారు చేయించిన యూనివర్సిటీ భవన నిర్మాణ నమూనాలను, డిజైన్లను సీఎం పరిశీలించారు. తర్వాత భవన డిజైన్లకు తుదిరూపు ఇచ్చి, శుక్రవారం పనులు మొదలుపెట్టారు.



### జస్టిస్ చంద్రచూడ్‌కు
# ఘనంగా వీడ్కోలు
### ఈ నెల 10న పదవీ విరమణ చేయనున్న చీఫ్ జస్టిస్

న్యూఢిల్లీ, నవంబర్ 8 (ప్రభాత ఉదయం): భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నవంబర్ 10న పదవీ విరమణ చేయనున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఆయనకు చివరి పనిదినం కావడంతో సుప్రీం ధర్మాసనం ఘనంగా వీడ్కోలు పలికింది. ఈ సందర్భంగా మాట్లాడు తూ.. రేపటి నుంచి సర్వోన్నత న్యాయస్థానం నుంచి తీర్పులు ఇవ్వలేనన్న మాట వాస్తవమని.. అయినప్పటికీ తాను వృత్తిపరంగా పూర్తి సంతృప్తిగా ఉన్నానని చెప్పారు. మరోవైపు సుప్రీం కోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా నియమితులలైన సంగతి తెలిసిందే. నవంబర్ 11న జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ ఇదివరకే వెల్లడించారు. 2025 మే 13 వరకు ఆయన సీజేఐగా కొనసాగనున్నారు.



## కాంగ్రెస్‌ను దేశం పూర్తిగా తిరస్కరించింది

### మహా ప్రచారంలో ప్రధాని మోడీ

నాసిక్, నవంబర్ 8 (ప్రభాత ఉదయం): కాంగ్రెస్ పార్టీని యావత్ దేశం పూర్తిగా తిరస్కరించిందని ప్రధాని మోడీ మరోమారు ఘాటుగా విమర్శించారు. అందుకు ఆ పార్టీ చర్యలే కారణమని మోడీ అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీ ఇప్పుడు ఆల్ ఇండియా కాంగ్రెస్ కాదన్న మోదీ.. పరాన్నజీవి పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. ఊత కర్రల సాయంతోనే మనుగడ సాగిస్తోందని విమర్శించారు. శుక్రవారం నాసిక్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని ప్రసంగించారు. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, బిహార్, ఝార్ఖండ్.. ఇలా ఏ రాష్ట్రంలో చూసినా కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీలపై ఆధారపడే పోటీచేసే పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలు ఉన్న చోట కుంభకోణాలేనంటూ విరుచుకుపడ్డారు. ఈ పార్టీలేవీ రాజ్యాంగం, కోర్టులు, ప్రజల మనోభావాలను సైతం పట్టించుకోవన్నారు. కేవలం షో చేయడానికే కాంగ్రెస్ నేతలు రాజ్యాంగం పుస్తకాన్ని జేబుల్లో పెట్టుకొని తిరుగుతుంటారని ఎద్దేవా చేశారు. తన నాయకత్వంలో ఏర్పాటైన ఎన్డీయే ప్రభుత్వ హయాంలో 25 కోట్ల మంది ప్రజలకు పేదరికం నుంచి విముక్తి కల్పించామన్నారు. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేశామన్న మోదీ.. తద్వారా 'ఒకే దేశం-ఒకే రాజ్యాంగం' స్ఫూర్తి వాస్తవిక రూపం దాల్చిందని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ జన సమితి నాయకులు

## ఇంటింటి సర్వేకు ప్రజలు సహకరించాలి: టీజేఎస్

మల్కాజిగిరి, నవంబర్ 8(ప్రభాత్ ఉదయం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికి సర్వే కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని తెలంగాణ జన సమితి నాయకులు కోరారు. శుక్రవారం తెలంగాణ జన సమితి పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణ ఇంటింటి సర్వే కు మద్దతుగా సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మల్కాజ్గిరి నియోజకవర్గం అల్వాల్ సర్కిల్ ప్రజలు ఇంటింటి కుల గణ సమాచారాన్ని మన ఇంటి ముందుకు వచ్చిన అధికారులకు మన కుటుంబ సమాచారాన్ని తెలియజేయవలసిందిగా కోరారు. అల్వాల్ సర్కిల్ జేఏసీ శిబిరంలో పత్రిక ప్రకటన నిర్వహించిన టీజేఎస్ పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏర్పుల దయాకర్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షుడు రెడ్డిపల్లి శ్రీనివాస్, తెలంగాణ జన సమితి జిల్లా నాయకులు జంగం రవికుమార్, లింగోల దయాకర్ గౌడ్,అఫ్జల్, వరయోగి రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ తీరుతో దేశం సర్వ నాశనం

**మొదటి పేజీ తరువాయి...**

ఉన్నారని మండిపడ్డారు. మణిపూర్‌లో రోజుల తరబడి హింస చెలరేగినా కేంద్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నదని రాహుల్ గాంధీ మండిపడ్డారు. కనీసం దేశ ప్రధాన మంత్రి కూడా మణిపూర్‌ను సందర్శించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. అన్ని రాష్ట్రాలు తిరుగుతున్న ప్రధాని మణిపూర్‌కు వెళ్లడం లేదంటే.. మణిపూర్ అంత దుస్థితిలో మరో రాష్ట్రం లేదని బీజేపీ ఒప్పుకున్నట్లేనని రాహుల్ అన్నారు. బీజేపీ వ్యవహారశైలివల్లే మణిపూర్ కొన్ని నెలలపాటు నిప్పుల కొలిమిలా రగిలిపోయిందని అన్నారు. జారండ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిమ్‌దెగాలో ఏర్పాటు చేసిన సభలో రాహుల్ ప్రసంగించారు.

## కేటీఆర్‌కు మతి భ్రమించింది

**మొదటి పేజీ తరువాయి...**

ఇందిరమ్మ రాజ్యంలో రైతులకు కోసం రూ.72 వేల కోట్ల బ్జడెట్ పెట్టామని గుర్తు చేశారు. గత పదేళ్లు రాచరిక పరిపాలన చేసిన పెద్దలు.. అది పీకుతాం, ఇది పీకుతాం ప్రభుత్వాన్ని కూలుస్తాం అంటు ప్రగల్భాలు పలుకుతున్నా రని ఘాటు విమర్శలు చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో కక్ష్య పూరిత రాజకీయాలు చేయమని చెప్పారు. రాష్ట్రంలో ఏ రైతుకు ఇబ్బంది లేకుండా పంట మొత్తం కోనుగోలు చేయడంలో ప్రభుత్వం ఒక్క అడుగు కూడా వెనక్కి వేయబోదని అన్నారు. గత పదేళ్లు పరిపాలించిన బీఆర్ఎస్ చేయలేనిది ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ చేస్తుందన్నారు. ప్రతిపక్షాలు మంచి సూచనలు చేస్తే ప్రభుత్వం స్వీకరించడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

# ఇక యాదాద్రి కాదు.. యాదగిరి గుట్టనే

**మొదటి పేజీ తరువాయి...**





తీసుకురావాలని అధికారులకు సూచించారు. గోసంరక్షణకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. కొండపై నిద్ర చేసి మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. విమాన గోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలన్నారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను పూర్తి చేయాలని చెప్పారు. అందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాల్సిందేనని అధికారులకు తేల్చి చెప్పారు. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రతిపాదనలతో రావాలని ఆదేశించారు. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి నివేదిక అందించాలన్నారు. మొత్తంగా యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అధికారులకు స్పష్టం చేశారు. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణను పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఇందుకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు పూర్తి చేయాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రపోజల్స్‌తో రావాలని అదేశించారు. ఆలయానికి సంబంధించి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి రిపోర్ట్ అందించాలని అన్నారు. ఇకనుంచి యాదాద్రి బదులుగా అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగా వ్యవహారికంలోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. అంతకుముందు యాదాద్రి పుణ్యక్షేత్రాన్ని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సందర్శించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ ఈవో భాస్కరరావు మంత్రులకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.తన పుట్టినరోజు సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి నేడు యాదాద్రికి రానున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు స్వాగతం పలికేందుకు ముందస్తుగా మంత్రులు అక్కడికి చేరుకున్నారు. సీఎం పర్యటన ఏర్పాట్లను వారు పరిశీలించారు.

# మూసీ పునరుజ్జీవన పాదయాత్రకు రేవంత్‌రెడ్డి శ్రీకారం

**మొదటి పేజీ తరువాయి...**

వరకు 2.5 కిలోమీటర్ల పాదయాత్ర చేయనున్నారు. స్థానిక రైతుల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు. భీమలింగం నుంచి తిరిగి ధర్మారెడ్డిపల్లి కెనాల్ కట్ట వెంబడి ఈ పాదయాత్ర సాగనుంది. వలిగొండ మండలం సంగెం భీమలింగం కత్వాలో భీమలింగానికి అభిషేకం చేసి సీఎం ప్రత్యేక పూజలు చేశారు. బోట్‌లోకి దిగి మూసీ కాలుష్య జలాలను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. మూసీ పునరుజ్జీవం యాత్రతో మూసీ పరివాహక ప్రజల వద్దకు సీఎం వెళ్లనున్నారు. తన జన్మదినం నవంబర్ 8 నుంచి క్షేత్ర స్థాయి పర్యటనలకు సీఎం రేవంత్ శ్రీకారం చుట్టారు. అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలతో వరుసగా జిల్లా పర్యటనలు చేయనున్నారు. యాదాద్రి జిల్లా నుంచి ముఖ్యమంత్రి పర్యటన మొదలైంది. ఇందులో భాగంగా కుటుంబ సమేతంగా యాదాద్రి శ్రీ లక్ష్మీనారసింహుడిని దర్శించుకుని సీఎం రేవంత్ ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర సాగనుంది. మల్లన్న సాగర్ నుంచి యాదాద్రి జిల్లాకు మంచినీటి సరఫరా కోసం నిర్మించనున్న పైప్ లైన్ ప్రాజెక్ట్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఇటీవల మూసీకి సంబంధించి బీఆర్ఎస్ నేతలకు సీఎం రేవంత్ సవాల్ విసిరిన విషయం తెలిసిందే. అధికారంలో ఉన్నప్పుడే బీఆర్ఎస్ నేతలు



మూసీ పునరుజ్జీవనం కోసం ప్రయత్నాలు చేయడం, మూసీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు కూడా ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేకంగా ప్రాజెక్టు కోసం డిజైన్ కూడా చేశారు. మూసీ సుందరీకరణపై సూచనలు ఇవ్వాలని.. అంతేకానీ ఈ ప్రాజెక్టును అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. మూసీ మురికిలో ఉండేందుకు ప్రజలు ఎవరూ సుముఖంగా లేరని అన్నారు. అక్కడున్న వారికి న్యాయం చేసేందుకు సూచనలు ఇవ్వాలని.. అంతే కానీ ఆందోళనలు చేయడం తగదన్నారు. ప్రజలంతా మూసీ ప్రక్షాళనను కోరుకుంటున్నారని తెలిపారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే వాడపల్లి నుంచి తాను చేస్తున్న పాదయాత్రకు కలిసి రావాలని.. నల్గొండ జిల్లా ప్రజలు మూసీ ప్రక్షాళనను కోరుకుంటున్నారా లేదా అని వారినే అడిగి తెలుసుకుందామని సవాల్ విసిరారు. అనట్లుగానే ఈనెల 8 నుంచి మూసీ పునరుజ్జీవన ప్రజా చైతన్య పాదయాత్రను చేసేందుకు సీఎం రేవంత్ సిద్ధమయ్యారు. అయితే మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్ర నేపథ్యంలో పోలీసులు ముందస్తు అరెస్టులు చేపట్టారు. వలిగొండ మండలంలో పలువురు ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీశ్రేణులు సీఎం రేవంత్‌రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగానూ పలువురు ప్రముఖులు అభినందనల జల్లు కురిపిస్తున్నారు.

# మండిపోతున్న వంటనూనెలు

## రోజురోజుకూ పెరుగుదల

### దిగుమతి సుంకాన్ని పెంచిన కేంద్రం

న్యూఢిల్లీ, నవంబర్ 8 (ప్రభాత ఉదయం): వంటనూనెల ధరలు మంటలు మండి పోతున్నాయి. రోజు రోజుకు ధరలు పెరుగుతూ వినియోగదారులకు దడ పుట్టిస్తున్నాయి. పండుగలు, శుభకార్యాల వేళ వంట నూనెల ధరలకు రెక్కలు రావడంతో సామాన్యులు విలవిలలాడుతున్నారు. గత నెల క్రితం లీటరు పామాయిల్ రూ.90లు నుంచి రూ.95లకు, సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ. 110-115 లకు ఉండగా ప్రస్తుతం పామాయిల్ రిటైల్ మార్కెట్‌లో లీటర్ రూ. 135లకు, సన్‌ఫ్లవర్ రూ.145 లకు చేరింది. అంతేకాకుండా మన దేశీయ అవసరాలకు పామాయిల్, సన్‌ఫ్లవర్ నూనెలను ఎక్కువ మొత్తంలో దిగుమతి చేసుకుంటున్న సంగతి విదితమే. ఈ క్రమంలో దేశీయంగా పామాయిల్ ధరలు, సాగు పెంచేందుకు గాను ఇటీవల కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని ఒకేసారి 20 శాతం పెంచింది. దీంతో ఒక్క సారిగా వంట నూనెల ధరలు భగ్గుమన్నాయి. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో వేరుశనగ నూనె లీటర్ ధర రూ. 150 నుంచి రూ. 160 ల వరకు, రైస్ బ్రాన్ ఆయిల్ లీటర్ రూ.150ల నుంచి రూ.160ల వరకు, మస్టర్డ్ ఆయిల్ (ఆవనూనె) రూ.200 ల



నుంచి రూ. 210 ల వరకు, పూజలకు ఉపయోగించే దీపారాదన నువ్వుల నూనె సైతం లీటర్ రూ.150ల వరకు పెరిగాయి. అంతే కాకుండా 15 లీటర్ల సన్‌ఫ్లవర్ ఆయిల్ టిన్ ధర గత నెలలో రూ. 1,750 లు కాగా ప్రస్తుతం రూ. 2,250 లకు చేరింది. ప్రాంతాలను బట్టి రిటైల్ మార్కెట్‌లో లీటర్‌కు మరో రూ.5 లు అధనంగా భారం పడుతుండటంతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. ప్రస్తుతం పండుగలు, పెళ్లిళ్ల సీజన్ కావడంతో నూనెలపై ఖర్చు మరింత పెరిగే అవకాశం ఉండటంతో ప్రజలు భయపడుతున్నారు. డిమాండ్‌కు అనుగుణంగా మన దేశీయ అవసరాలకు ఇతర దేశాల నుంచి భారీగా దిగుమతి చేసుకోవడంతో ధరల పెరుగుదల నమోదవుతుందని వ్యాపారులు పేర్కొంటున్నారు. మన దేశంలో వంట నూనె గింజల ఉత్పతి కేవలం 5 శాతమేనని, విదేశాలనుంచి దిగుమతి మిగితా 95 శాతం దిగుమతి ఉండటంతో పాటు దిగుమతి సుంకాలు, లోకల్ రవాణా చార్జీలు, జీఎస్టీ, వ్యాపారుల కమీషన్, రిటైలర్ లాభాల మార్జిన్‌లు అధనంగా ఉండటంతో ధరలు పెరుగుదలకు కారణాలని వ్యాపారులు పేర్కొంటున్నారు.

### నూనె గింజలు, పామాయిల్ పంటల సాగును సబ్సిడీతో ప్రోత్సహించాలి

మన దేశం 95 శాతం వంట నూనెలను విదేశాల నుంచే దిగుమతి చేసుకుంటుంది. కారణం మనదేశంలో రైతులు నూనె గింజలను పండించకుండా పత్తి, మిర్చి, మొక్కజొన్న తదితర వాణిజ్య పంటలను మాత్రమే పండిస్తున్నారు. నూనె గింజలకు మద్ధతు ధర ఎక్కువగా నిర్ణయించి, రైతులకు విత్తనాలను, ఎరువులను సబ్సిడీపై అందించి నూనె గింజలు, పామాయిల్ సాగును ప్రోత్సహిస్తే ధరలు ఇక్కడ తగ్గే అవకాశం ఉంటుంది. లేకపోతే నూనెల ధరలను నియంత్రించ లేము. నూనెలను విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నంత కాలం పరిస్థితి ఇలానే ఉంటుంది. ప్రభుత్వాలు ఇకనైనా నూనె గింజల సాగుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించాలి.

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు తినిపిస్తున్న బి. జ్ఞానేశ్వర్ ముదిరాజ్, చల్లా నర్సింహారెడ్డి, తదితరులు



రక్తదానం చేస్తున్న యువకులు



పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ

బుద్వేల్, నవంబరు 8 (ప్రభాత ఉదయం): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్బంగా రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శు క్రవారం హైదర్ గూడ లో ఆయన పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో రాజేంద్రనగర్ లో పిల్లర్.139 వద్ద కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలు నిర్వహిచారు. అనంతరం మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి చీరలు పంపిణీ చేశారు, రక్త దాన శిబిరం ఏర్పాటు చేసి రక్త దానం చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బి . జ్ఞానేశ్వర్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు విజయ్ పాల్ రెడ్డి, కె. నాగేందర్ రెడ్డి, ఖాలేద్, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఇన్సాఫ్ రంగారెడ్డి జిల్లా నూతన కమిటీ

శంషాబాద్, నవంబర్ 8(ప్రభాత ఉదయం )ఇన్సాఫ్ రంగారెడ్డిజిల్లా నూతన కమిటీ ని శుక్రవారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా ఎండి మక్బుల్, ప్రధాన కార్యదర్శిగా ఎం ఏ రియాజ్, ఎండి షకిల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎండి షకీల్, షేక్ మునహర్, షేక్ అహమ్మద్, ఎండి హుస్సేన్, సయ్యద్ మోహిన్ లో ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకులు జంగయ్య ,రా ష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రవీంద్రచారి లో పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి ఉద్దాల మహోత్సవం ప్రారంభం

యుద్దాలకు పూజలు చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్


ఉద్దాలను శిరస్సుపై పెట్టుకొని ఊరేగింపుగా వెళ్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్







చిన్న చింతకుంట, నవంబర్ 8(ప్రభాత ఉదయం) దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలం చిన్న వడ్డేమాన్ గ్రామంలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ.శ్రీ.శ్రీ కురుమూర్తి స్వామి ఉద్దాల మహోత్సవ భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమైంది. శు క్రవారం ఎమ్మెల్యే జిఎంఆర్ ఈ కార్యక్రమానికి హాజరై, స్వామి వారి పాదుకలను దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యేలు స్వర్ణ సుధాకర్ రెడ్డి , సీతా దయాకర్ రెడ్డి , తదితర నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



నూతన వధూ వరులను ఆశీర్వదిస్తున్న పెద్దలు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కొత్తకోట మండల సీనియర్ నాయకులు మూలమల్ల భీంరెడ్డి

కొత్తకోట, నవంబర్ 8(ప్రభాత ఉదయం) హైదరాబాద్ లోని హస్తినాపురంలో గల ఎస్ ఎస్ గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో మహబూబ్ నగర్ జిల్లా అడ్డాకుల మండలం కందూరు గ్రామానికి చెందిన దామోదర్ రెడ్డి కూతురు రిసెప్షన్ శుక్రవారం జరిగింది. ఈ వేడుకల్లో మాజీ మార్కెట్ చైర్మన్ మూలమల్ల రాజేశ్వరమ్మ భీమ్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి ,నవీన్ రెడ్డి, నల్గొండ నందకిషోర్ రెడ్డి ,అమ్ములు, కావ్య శ్రీ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# నేడు గగన్ పహాడ్, మైలార్‌దేవ్‌పల్లి, శివరాంపల్లి, రాజేంద్రనగర్‌లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజేంద్రనగర్, నవంబర్ 8(ప్రభాత ఉదయం) గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని ఇందిరా గాంధీ హౌసింగ్ సొసైటీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల పద్మశాలిపురం విద్యుత్ ఫీడర్ పరిధిలో ప్రాంతాలు పారిశ్రామిక వాడ, మధువన్ కాలనీ, పద్మశాలిపురం ,ఆప్కో కాలనీ, టీఎన్జీవోస్ కాలనీ ప్రాంతాలలో శనివారం ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు, శ్రీరామ్నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన జల్పల్లి పారిశ్రామికవాడ, జీవి శివాజీ నగర్, శివాజీ నగర్ పారిశ్రామిక వాడ ప్రాంతాలలో 11 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరానికి సహకరించాలని ఆయన కోరారు.

**రాజేంద్రనగర్ సెక్షన్ లో...**

రాజేంద్రనగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో చెట్ల కొమ్మలను తొలగించటానికి శనివారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రాజేంద్రనగర్, బుద్వేల్, జన చైతన్య, కిష్టమ్మ గుట్ట, టీచర్స్ కాలనీ, గ్రీన్ సిటీ, బృందావన్ కాలనీ ప్రాంతాలు, వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ తీగల కు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడానికి శనివారం ఉదయం 10:00 నుండి 1:00 వరకు రాజేంద్రనగర్, శాంతినగర్, ఏ ఆర్ ఐ గేట్, హనుమాన్ నగర్, సాయి కృష్ణ కాలనీ, బంగారు మైసమ్మ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు.

**శివరాంపల్లి సెక్షన్ లో...**

శివరాంపల్లి లోని ప్రావిడెంట్ అపార్ట్మెంట్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 10 నుండి 1:00 వరకు భవాని కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన భవాని కాలనీ, ప్రేమావతి పేట, ఫ్లై ఓవర్ పిల్లర్ నెంబర్ 285 ప్రాంతం, ఉపర్పల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని ప్రాంతాలైన వాదేయి సులేమాన్ నగర్, అక్బర్ హిల్స్ ప్రాంతాలలో శనివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శివరాంపల్లి సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ తెలిపారు.

**మైలర్ దేవుపల్లి...**

మైలర్ దేవుపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు వినాయక నగర్, దుర్గా నగర్, గణేష్ నగర్, శాంతినగర్, దుర్గా హిల్స్, బృందావన కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన టాటా నగర్, బృందావన్ కాలనీ, ప్రగతి కాలనీ, రీగల్ గార్డెన్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన ఆయేషా కాలనీ, అలీ నగర్, అహ్మద్ నగర్, మిలన్ కాలనీ, తమిళ్ బస్తి ప్రాంతాలలో ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.

# నేడు హిమాయత్ సాగర్, కిస్మత్ పూర్,పుప్పాల్ గూడలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం



గండిపేట, నవంబర్ 8(ప్రభాత ఉదయం) హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం వివిధ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ తెలిపారు. హైదర్ షాకోట్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన వెంకటేశ్వర కాలనీ, డైమండ్ వ్యాలీ, ప్రశిష్ట నగర్, తిరుమల గార్డెన్, రాధా థియేటర్స్ ఫేస్ -3, పావని హార్మోని విల్లాస్, బచ్పన్ స్కూల్, పద్మశ్రీ హిల్స్ ప్రధాన రహదారి లో ఉదయం 10 గంటల నుండి ఒంటిగంట వరకు, మధురానగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో కేంద్రీయ విహార్, ఎస్సీ బస్తి, హైదర్ షాకోట్ గ్రామం, మాధవి నగర్, శ్రీరామ్నగర్, బృందావన్ కాలనీ ప్రాంతాలలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వివిధ మరమ్మత్తుల నిమిత్తం సరఫరా లో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

**కిస్మత్ పూర్ సెక్షన్ లో... కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని**

బండ్లగూడ విద్యాపీఠం విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన సరస్వతి విద్యాపీఠం, భవాని కాలనీ, శ్రీ రి ఎంక్లేవ్, శ్రీనివాసన్ ఎంక్లేవ్, రాత్రి లేఅవుట్, ఆనంద్ నగర్, కృష్ణానగర్, శివాజీ యూత్ బిల్డింగ్, బండ్లగూడ జాగిర్, పోచమ్మ టెంపుల్, వికాస్ నగర్ ప్రాంతాలలో శనివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు స్నేహిత హిల్స్ విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలో గల ప్రాంతాలైన మిచెల్ కాలనీ, వినాయక్ నగర్, డీడీ కాలనీ, కాళీ మందిర్, ఎన్ఎఫ్ కాలనీ, ఆదర్శనగర్, ఎక్సైజ్ అకాడమీ, అభ్యుదయ నగర్, అరుణోదయ నగర్, సంధ్యా నగర్, జి ఆర్ నగర్, మంచన్పల్లి ఎంక్లేవ్ ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజు తెలిపారు.

పుప్పాల్ గూడ లో.. పుప్పాలగూడ గూడ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం మధ్యాహ్నం 1:30 నుండి 3 గంటల వరకు అల్కాపూర్ రోడ్ నెంబర్ 1 నుండి 13 వరకు, తులసీరామ్ విద్యుత్తు ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి 11:30 వరకు అల్కాపూర్ రోడ్ నెంబర్ 13 నుండి 30 వరకు, బి ఆర్ సి విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11:30 నుండి 1:00 వరకు బిఆర్సి అపాయింట్మెంట్, వినాయక నగర్, అల్కాపూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి 11:30 వరకు మాతు శ్రీ కాలనీ, పెంటయ్య నగర్, కులీ కుత్బుబ్షా కాలనీ, స్కైలా అపార్ట్మెంట్, వినాయక నగర్ పేస్-2, నార్సింగి మార్కెట్ సబ్‌స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి నాలుగున్నర వరకు యూత్ కాలనీ, తిరుమల హిల్స్, కిత్రా కాలనీ, డోలార్ హిల్స్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఇబ్రహీంబాగ్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సంతోష్ కుమార్ తెలిపారు. విద్యుత్ వినియోగ దారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.



# బాలల హక్కుల పరిరక్షణకై సంతకాల సేకరణ

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 8(ప్రభాత ఉదయం) బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో బాలల హక్కుల పరిరక్షణకై సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మొదటగా జిల్లా కలెక్టర్ బీ.ఎం. సంతోష్ సంతకం చేసి బాలలకు చదువుకునేందుకు స్వేచ్ఛాయుతమైన వాతావరణం కల్పించడం సామాజిక బాధ్యత అని అన్నారు. అదేవిధంగా బాలల హక్కుల పరిరక్షణ కోసం సమాజంలో ఉండే ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు, జెడ్పీ సీఈవో కాంతమ్మ, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, సిడ్యాబ్లూసి మెంబెర్ జయభారతి, లేబర్ ఆఫీసర్ మహేష్, బీసీ ఎస్సీ వెల్ఫేర్ అధికారులు రమేష్ బాబు, సరోజ, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ప్రియాంక, స్పోర్ట్ ఆఫీసర్ ఆనంద్, డీసీపీఓ నరసింహ, సీడీపీఓలు హేమలత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# పశువైద్య విశ్వవిద్యాలయంలో ఎన్ఆర్ఐ, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులకు ఆహ్వానం

హైదరాబాద్ (రాజేంద్రనగర్), నవంబర్ 8 (ప్రభాత ఉదయం)శ్రీ పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం లో ఎన్ఆర్ఐ, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విశ్వవిద్యాలయం డీన్ ఆఫ్ ఫ్యాకల్టీస్ డాక్టర్ టి రఘునందన్ తెలిపారు. విశ్వవిద్యాలయంలో NRI/ Self Finance కోట క్రింద పశు వైద్య విద్యలో (5 1/2 years BVSc &AH)లో ప్రవేశం ఉంటుందన్నారు. పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయంలో ప్రస్తుతం మూడు పశువైద్య కళాశాలలు ఉన్నాయన్నారు. ఏ కళాశాలలో రాజేంద్రనగర్ , మామునూరు (వరంగల్) కోరుట్లలో కొనసాగుతున్నాయన్నారు. ఈ మూడు కళాశాలలో వెటర్నరీ బ్యాచిలర్ కోర్సు సంబంధించిన ప్రవేశాలు ముగిసినాయి. ఈ వెటర్నరీ కోర్సు పూర్తి చేసిన తర్వాత ఉన్న విశేష ఉద్యోగ అవకాశాలతో ఈ కోర్సు కు అధికమైన డిమాండ్ ఉంది. ఈ డిమాండ్ లో భాగంగా అనేకమంది విద్యావేత్తల సూచన మేరకు NRI/ Self Finance కోట కింద వెటర్నరీ కోర్సులో ప్రవేశాల కొరకు అక్టోబర్ 19న విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నోటిఫికేషన్ వివరాలు విశ్వవిద్యాలయ వెబ్సైట్ http://tsvu.edu.in నందు గమనించగలరని డాక్టర్ రఘునందన్ సూచించారు. ఈ NRI కోట కింద ప్రవేశాలు పొందాలనుకునేవారు ప్రవేశ అర్హతల గురించి రుసుము వివరాల గురించి ఈ వెబ్సైట్ని సంప్రదించి దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 11 ఆఖరి తేదీ అని విశ్వవిద్యాలయ అధికారులు సూచించారు. NRI/ Self Finance కోట కింద వెటర్నరీ కోర్సులో ప్రవేశాల కొరకు ఈనెల 18న కౌన్సిలింగ్ నిర్వహించబడుతుందని అధికారులు తెలియజేశారు. ఈ అవకాశాన్ని అర్హత కలిగిన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని విశ్వవిద్యాలయ అధికారులు కోరారు.



పశువైద్య విశ్వవిద్యాలయం ఫ్యాకల్టీస్ డీన్ డాక్టర్ రఘునందన్

# ఆలయాలకు భద్రత కల్పించండి

**కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**
**తెలంగాణలో హిందువులకు భద్రత లేకుండా పోయింది**
**కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం**
**ఎయిర్ పోర్ట్ కాలనీ లో దుండగుల చేతిలో ధ్వంసం అయిన విగ్రహాలను పరిశీలించిన బండి సంజయ్.**
**ప్రభుత్వం చేతగానితనం వల్లనే దేవాలయాలపై దాడులు.**
**కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు జరిగిన కేంద్రమంత్రి**

శంషాబాద్, నవంబర్ 8( ప్రభాత ఉదయం) రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనం వల్లనే హిందూ దేవాలయాలపై వరుస దాడులు జరుగుతున్నాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు జరిగారు. రాష్ట్రంలో హిందువులకు హిందూ దేవాలయాలకు రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ దేవాలయంపై దాడి జరిగిన ఇది పిచ్చివాడి పని అని కేసులను మూసివేస్తుండడంతో దుండగులు మరింత రెచ్చిపోయి హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. శంషాబాద్ పట్టణంలోని ఎయిర్ పోర్ట్ కాలనీలో మంగళవారం తెల్లవారుజామున హనుమాన్ దేవాలయం లోని నవగ్రహ విగ్రహాలపై గుర్తుతెలియని దుండగులు దాడి చేసిన ప్రదేశాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. పోలీస్ అధికారులు కాలనీవాసులతో మాట్లాడి అక్కడ జరిగిన సంఘటన వివరాలు తెలుసుకున్నారు. జిల్లా బిజెపి అధ్యక్షుడు నర్సింహారెడ్డి. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్. డాక్టర్ ప్రేమ్ రాజ్. మైలార్ దేవ్ పల్లి కార్పొరేటర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి. పరిగి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మారుతి కిరణ్ గౌడ్. తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవాలయాల పేర్లను మార్చడం ముఖ్యం కాదు దేవాలయాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఏ రాష్ట్రంలో అధికారంలో ఉంటే అక్కడ హిందువులపై దాడులు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి. టిఆర్ఎస్ కమ్యూనిస్టు పార్టీలకు హిందువుల ఓట్లు అవసరం లేదా అని ఆయన నిలదీశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈరోజు మధ్యాహ్నం శంషాబాద్ లోని కట్ట మైసమ్మ దేవాలయంలో దాడి జరగడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో హిందువుల పరిస్థితి అధ్వానంగా మారిందని ప్రాణానికన్నా మిన్నగా భావించే దేవుడు దేవతల విగ్రహాలకు రక్షణ లేకుండా పోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. పాతబస్తీ రోహింగ్యాలకు అడ్డాగా మారిందని బండి సంజయ్ ఆరోపించారు. దేశద్రోహులకు విదేశీ శక్తులకు కుమ్ము కాస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షుడు చేవెళ్ల మహేందర్. మల్లారెడ్డి. వై శ్రీధర్. నాన్న వాళ్ళ కుమార్ యాదవ్. సునిగాంటి సిద్ధులు . కొండా పరమేష్ గౌడ్. రాహుల్ గాజుల . మెండే కుమార్ యాదవ్.. రాజిరెడ్డి. శేఖర్ గుప్తా. బాతుకు శ్రీనివాస్ యాదవ్. కనకమామిడి కిట్టు. ముదిరాజ్.దేవేందర్. కొలను ప్రదీప్ రెడ్డి . జె రాము. బూర్కుంట సంజీవ. మామిళ్ళ మల్లేష్ యాదవ్. తదితరులు పాల్గొన్నారు.



విగ్రహాలు ధ్వంసమైన ఆలయాన్ని సందర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



మీడియాతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్



నందిగామ మండల కేంద్రం గాంధీజీ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

## నందిగామలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

నందిగామ,నవంబర్ 8( ప్రభాత ఉదయం) నందిగామ మండల కేంద్రం గాంధీ చౌరస్తావద్ద శుక్రవారం నల్లమల పులిబిడ్డ.. పాలమూరు ముద్దుబిడ్డ. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పిట్టల రాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జై రేవంతన్న.. జై శంకరన్న..జయహెూ కాంగ్రెస్ అంటూ నినాదాలు చేస్తూ జన్మదిన కేకును కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంచారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లెల్ల రామ్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగ నరసింహులు, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, దేపల్లె కుమార్ గౌడ్, నాయకులు నీరటి రవీందర్, జగ్గ శేఖర్, చించేటి కృష్ణ గౌడ్, ఎదిరే శ్రీకాంత్ గౌడ్, బొమ్మగల్ల నర్సింలు, కుమ్మరి కృష్ణ, సప్పిడి మహేష్, టైలర్ కృష్ణ, ఎరుకల నరేష్,అంతయ్య, టీ.జంగయ్య, జాంగారి రాములు తదితరులున్నారు.



సీఎం రేవంత్ రెడ్డి రానున్న హెలిపాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## ఈనెల 10న శ్రీశ్రీశ్రీ కురుమూర్తి దేవస్థానానికి సీఎం రేవంత్ రెడ్డి రాక

చిన్న చింతకుంట, నవంబర్ 8(ప్రభాస్ ఉదయం) ఉమ్మడి పాలమూరు జిల్లాలో పేదల దేవుడిగా పేరుందిన శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారి దర్శనం కోసం సీఎం రేవంత్ రెడ్డి రానున్నారు. ఈనెల 10వ తేదీన (ఆదివారం) దేవాలయ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా జాతర పరిసరాలలో జిల్లా ఎస్పీ, తదితర అధికారులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ హెలిప్యాడ్ కోసం స్థలాన్ని పరిశీలించారు .




పార్టీ శ్రేణులకు కేకు తినిపిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టిన ఎమ్మెల్యే జిఎంఆర్**

చిన్న చింతకుంట, నవంబర్ 8(ప్రభాత ఉదయం) దేవరకద్ర నియోజకవర్గం లో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నియోజకవర్గంలో నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలకు స్థానిక శాసనసభ్యులు గవినోళ్ల మధుసూదన్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.



కట్ట మైసమ్మ ఆలయంలో ధ్వంశమైన త్రిశూలం

## శంషాబాద్ కట్ట మైసమ్మ దేవాలయంపై దాడి

**నిందితుడిని పట్టుకొని పోలీసులకు అప్పగించిన స్థానికులు.**
**శంషాబాద్‌లో వరుస సంఘటనలతో భయపడుతున్న ప్రజలు**

శంషాబాద్,నవంబర్ 8( ప్రభాత ఉదయం) శంషాబాద్ పట్టణంలోని కట్ట మైసమ్మ దేవాలయంపై శుక్రవారం దాడి జరిగింది. హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి పక్కన సిద్ధాంతి బస్తి వద్ద ఉన్న కట్ట మైసమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన త్రిశూలాన్ని దుండగుడు ధ్వంసం చేశాడు. ఇది గమనించిన స్థానికులు అతడి పట్టుకుని దేహశుద్ధి చేశారు. శంషాబాద్ పట్టణంలోని ఎయిర్ పోర్ట్ కాలనీలో మూడు రోజుల క్రితం హనుమాన్ దేవాలయం వద్ద ఉన్న నవగ్రహ విగ్రహాలను దుండగులు ధ్వంసం చేసిన సంఘటన మరువకముందే శుక్రవారం మరో ఘటన జరిగింది. దీనితో స్థానికంగా ఉద్రిక్తత నెలకొని ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మంగళవారం జరిగిన సంఘటన స్థలాన్ని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శుక్రవారం సాయంత్రం పరిశీలించడానికి వస్తున్న సమయంలోనే ఈ సంఘటన జరగడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై శంషాబాద్ పట్టణంలోని సిద్ధాంతి వద్ద ఉన్న కట్ట మైసమ్మ దేవాలయం ముందు త్రిశూలాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం మధ్యాహ్నం ఓ దుండగుడు దాన్ని తొలగించి ధ్వంసం చేయడానికి ప్రయత్నించాడు. ఆలయ పరిసరాల్లో ఉన్నవారు వెంటనే దానిని గమనించి ఆ యువకుడిని పట్టుకుని దేహశుద్ధి చేశారు . సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సంఘటన పట్ల విశ్వహిందూ పరిషత్ నాయకులు వివేకానంద గుప్తా. శ్యాంసుందర్. ఈదుల నరసింహ గౌడ్ తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఏ దేవాలయంలో దాడి జరిగిన ప్రభుత్వం మతిస్థిమితం లేని వారిపై. మానసిక వికలాంగులపై నేపంవేసి పట్టించుకోకపోవడం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.



నిందితుడుని పట్టుకున్న స్థానికులు



నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తున్న ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి

## రిజిస్ట్రేషన్లు నిలిపివేయడం సరైనది కాదు

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**
**రిజిస్ట్రేషన్ల నిలిపివేతను తొలగించాలని**
**కలెక్టర్ కోరిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

మల్కాజిగిరి, నవంబర్ 8(ప్రభాత ఉదయం) మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఐదు దశాబ్దాలుగా ఇల్లు నిర్మించుకొని నివాసముంటున్న ప్రజల రిజిస్ట్రేషన్ లను నిలిపివేయడం పట్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి జిల్లా కలెక్టర్కలెక్టర్ గౌతమ్ పాత్రో దృష్టికి తీసుకెళ్లారు. రిజిస్ట్రేషన్ల నిలిపివేత కోరుతూ వక్ఫ్ బోర్డు సి.ఈ. ఓ ప్రకటన నేపథ్యంలో పేద ప్రజలకు అన్యాయం జరగకుండా సవరణలు కోరుతూ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పాత్రో కు వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గంలో దాదాపు 750 ఎకరాల విస్తీర్ణంలో 70 కాలనీలు బస్తీలు ఏర్పడ్డాయని ఇందులో స్థిరనివాసం ఏర్పరచుకొని దశాబ్దాలుగా ప్రభుత్వాలకు పన్నులు కడుతున్నారని, అలాంటి పేద మధ్య తరగతి ప్రజలు ఇప్పుడు ఆడపిల్లల పెళ్ళిళ్ళకో చదువులకో అనారోగ్య భారిన పడ్డ సమయంలోనో వారి ఆస్తులను అమ్ముకోవడానికి వీలులేని విధంగా వక్ఫ్ బోర్డు సి.ఈ. ఓ ప్రకటనుందని, దశాబ్దాలుగా సదరు సర్వే నెంబర్లలో ప్రజలకు అన్ని వసతులు ఏర్పాటు చేసుకుని నివాసం ఉంటున్నారు అన్నారు. సి.సి.రోడ్లు, కరెంట్ మీటర్లు, వీధిదీపాలు డ్రైనేజీ వ్యవస్థ వంటి సౌకర్యాలు ప్రభుత్వాలు కల్పిస్తూ వస్తున్నాయి. 1954లో వక్ఫ్ చట్టం ఏర్పడినప్పటి నుండి ఎన్ని అధికారికి సర్వేలు నిర్వహించారో, ఎన్ని సర్వే నంబర్లు వక్ఫ్ భూములుగా నిర్ధారించారో, కబ్జాలు అవుతున్న సమయంలో వక్ఫ్ అధికారులు ఎంతమందికి నోటీసుకు జారీ చేశారో, ప్రకటించాలని కోరుతూ... వక్ఫ్ భూముల సంరక్షణకు తాను వ్యతిరేకం కాదని అయితే అక్కడే ఎన్నో ఏళ్లుగా జీవిస్తున్న పేద ప్రజలకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం వ్యవహరించాలని కోరుతూ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.

## రజకుల సమస్యలు పరిష్కరించండి: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

### కలెక్టర్ దృష్టికి రజకుల సమస్యలు

మల్కాజిగిరి, నవంబర్ 8(ప్రభాత ఉదయం) మల్కాజిగిరి నియోజకవర్గం లో ఉన్న రజకుల సమస్యలను పరిష్కరించండి అని మేడ్చల్ జిల్లా కలెక్టర్ ను కలిసే మల్కాజిగిరి శాసనసభ్యులు మరి రాజశేఖర్ రెడ్డి కోరారు. శుక్రవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని జ్యోతి నగర్ లో దశాబ్దాలుగా రజకులు ధోభిఘాట్ ఏర్పాటు చేసుకుని అక్కడే తమ కులవృత్తి చేసుకుంటే కొన్ని తరాల వారు జీవనోపాధి సాగిస్తున్నారు. గతంలో దోభిఘాట్ ను అధునాతన సౌకర్యాలతో నిర్మించి ఇస్తామని బల్దియా అధికారులు రజకులను కోరడంతో కూల్చివేతకు ఒప్పుకున్నారు. దోభిఘాట్ ను కూల్చివేసిన అనంతరం చుట్టూ ప్రహరి గోడను నిర్మించిన తర్వాత స్థానికులు కొందరు అడ్డంకులు ధోబిఘాట్ స్థలం కాలనీకి చెందినదని ఒకరిద్దరు స్వార్థపూరిత ఆలోచనలతో అడ్డంకులు సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి కలెక్టర్కు వివరించారు.మరో పైశాచికత్వం ఏంటంటే దోభిఘాట్లో ఏర్పాటు చేసిన, రజకులు తమ ప్రతిష్టకు ప్రతీకగా భావించే తెలంగాణ పోరాట స్ఫూర్తి చాకలి ( చిట్యాల) ఐలమ్మ విగ్రహాన్ని కూడ గుర్తు తెలియని దుండగులు తొలగించారు. దీని పోలీసులు కానీ అధికార పార్టీ నాయకులు గాని స్పందించలేదంటే రజకుల పట్ల మల్కాజిగిరిలో జరుగుతున్న వివక్షను అర్థం చేసుకోవచ్చు, ఇలాంటి పరిస్థితుల్లో మన రజక సోదరులకు నేనున్నానని భరిసానిస్తూ... ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి రంగంలోకి దిగారు. రజకులతో కలిసి స్థానిక అధికారుల నుండి మొదలుకొని జిల్లా కలెక్టర్ వరకు అందరికీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ తనదైన శైలిలో ప్రయత్నాలు సాగిస్తున్నారు. చట్టబద్ధంగా పోరాటం చేసేందుకు రజకులకు అన్ని విధాలుగా అంటే న్యాయవాదులకు అయ్యే ఖర్చులతో సహా తానే భరిస్తానని, అవసరమైతే హై కోర్టుకు వెళ్లి రజకులకు తిరిగి దోభిఘాట్ ను అప్పగించే వరకు తన చట్ట బద్ధమైన పోరాటం సాగుతుందన్నారు. అలాగే రజకులు ఎదుర్కొంటున్న మరో సమస్య అన్నపూర్ణ సొసైటీ లోని దోభిఘాట్ ను వెస్లీ సొసైటీ తమదని అక్రమంగా నిర్మాణం చేపట్టిన విషయాన్ని కలెక్టర్ కు తెలియజేస్తూ అధికారిక సర్వే నిర్వహించి రజకులకు స్థలాన్ని కబ్జాకోరుల చెరనుండి విడిపించి రజకులకు అప్పగించాలని కోరారు.



రజకుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. “RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.